## మూడు గంటల కరెంటంటే మళ్లీ కష్టాలే..



ఖానాపురం: వ్యవసాయానికి మూడు గంటల కరెంటు చాలంటున్న కాంగ్రెస్ నాయకుల మాటలు వింటుంటే మళ్లీ కష్టాలే కళ్లముందు కదులుతున్నాయి. కాంగ్రెస్ పాలనలో నేను 4 ఎకరాల పొలానికి నీళ్లు పారించేందుకు రెండు మోటర్లు పెట్టుకున్నాను. కానీ వచ్చీ పోయే కరెంటుతో ఎకరం కూడా నీళ్లు పారకపోయేది. రాత్రీ పగలు పొలం దగ్గరే ఉండేవాడిని. ఎప్పుడు కరంటు వస్తుందా అని ఎదురుచూపులే. కరెంటు కోతలతో బంధువుల ఇండ్లలో శుభకార్యాలకు కూడా వెళ్లలేని పరిస్థితి. తెలంగాణ ప్రభుత్వం వచ్చాక 24గంటల కరెంటుతో రైతులం మంచిగ పంటలు పండించుకుంటున్నాం. ఇప్పుడు మాకు ఏ ఇబ్బంది లేదు. కాంగ్రెస్ పార్టీని రైతులెవరూ ఆదరించరు.

***- గోవిందు రవి, రైతు, అశోక్‌నగర్, ఖానాపురం మండలం***

## మళ్లీ అధికారుల చుట్టూ తిరగాల్సి వస్తది



ఖానాపురం: ధరణి రద్దు చేస్తే భూములు పట్టా చేసుకోవాలంటే మళ్లీ అధికారుల చుట్టూ తిరగాల్సి వస్తది. ధరణితోనే భూములకు భద్రత పెరిగింది. భూముల విలువ పెరిగింది. గతంలో మన భూమి మనకు తెలియకుండానే ఇతరులకు పట్టా అయ్యేది. కానీ ధరణితో మన వేలిముద్ర లేకుండా ఇతరులకు పట్టా చేసే అవకాశమే లేదు. గతంలో భూములు పట్టా చేయించుకోవాలంటే పైరవీకారుల చుట్టూ నెలల తరబడి తిరగాల్సి వచ్చేది. అదికూడా పైసలు చెల్లించుకుంటేనే పని అయ్యేది. కానీ ఇప్పుడు ఏ పైరవీకారుల అవసరం లేకుండానే నేరుగా రైతులే తహశీల్దార్ కార్యాలయానికి వెళ్లి భూములను దర్జాగా పట్టా చేయించుకుంటున్నారు.

***- బోడ వీరన్న, రైతు, బండమీదిమామిడితండా***



నర్సంపేట: నాచినపెల్లిలో బీఆర్ఎస్ నాయకుల ప్రచారం



నర్సంపేట: చాపలబండలో..



నల్లబెల్లి: నందిగామలో..



నర్సంపేట 22వ వార్డులో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

# స్కాముల కాంగ్రెస్‌ను నమ్మొద్దు

### 'పెద్ది'ని అధిక మెజార్టీతో గెలిపించాలి

### ప్రచారంలో బీఆర్ఎస్ నాయకులు

నర్సంపేట, నవంబర్ 27: అనేక స్కాములు చేసిన కాంగ్రెస్ పార్టీని ఎవరూ నమ్మొద్దని బీఆర్ఎస్ నర్సంపేట పట్టణ అధ్యక్షుడు నాగెల్లి వెంకటనారాయణగౌడ్ కోరారు. సోమవారం పట్టణంలో విస్తృతంగా ప్రచారం నిర్వహించి, కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే మోసం చేస్తుందని, ప్రజలు గోస పడుతారన్నారు. గ్యారెంటీ లేని పార్టీ ఆరు గ్యారెంటీలను పెట్టడడం విడ్డూరంగా ఉందన్నారు. కాంగ్రెస్ నాయకులు రైతుబంధు డబ్బులు పడకుండా ఆపారని తెలిపారు. రైతుల కోసం సీఎం కేసీఆర్ 24గంటల కరెంటును ఇస్తున్నారని, రైతుబంధు ఇస్తున్నారని తెలిపారు. గత ఎమ్మెల్యేలు ఇచ్చిన హామీలను కూడా ప్రస్తుత ఎమ్మెల్యే పెద్దిపూర్తి చేశారని తెలిపారు. జడ్పీ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్, ఎంపీపీ కాట్ల కోమల భద్రయ్య, పార్టీ మండల అధ్యక్షుడు సుకినే రాజేశ్వర్‌రావు, శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

### గ్రామాల్లో..

నర్సంపేట రూరల్: బీఆర్ఎస్ అభ్యర్థి పెద్ది సుదర్శన్‌రెడ్డి గెలుపు కోసం పార్టీ శ్రేణులు సోమవారం మండలంలోని అన్ని గ్రామాల్లో ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. గురిజాలలో ఉప సర్పంచ్ మంచిక హరీశ్, పార్టీ మండల ఉపాధ్యక్షుడు అల్లి రవి, పత్రి కుమారస్వామి, అన్న రాజమల్లు, రాజ్‌కుమార్, రాజు, నాగుర్లపల్లిలో పార్టీ యూత్ నాయకుడు మచ్చిక రవితేజ, పార్టీ గ్రామ అధ్యక్షుడు పెరుమాండ్ల చిన్న కట్టస్వామి, ముత్తోజిపేటలో సర్పంచ్ గోలి శ్రీనివాస్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ మురాల మోహన్‌రెడ్డి, క్లస్టర్ ఇన్‌చార్జి తాళ్లపెల్లి రాంప్రసాద్, మండల కో ఆప్షన్ సభ్యుడు ఎండీ చాంద్‌పాషా, చెట్టె రవి, లక్నేపల్లిలో సర్పంచ్ గొడిశాల రాంబాబుగౌడ్, ఎంపీటీసీ ఉల్లేరావు రజిత, మాజీ ఎంపీటీసీ పరాచికపు శ్యాంసుందర్, ఉప సర్పంచ్ పరాచికపు సంతోశ్, పార్టీ గ్రామ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పాత్కాల కొమ్మాలు, బారపాక భాస్కర్, గొడిశాల అశోక్, మాజీ ఎంపీటీసీ పిండి నరేందర్, దిలీప్, ఇటుకాలపల్లిలో సర్పంచ్ మండల రవీందర్, ఎంపీటీసీ భూక్య వీరన్న, ఉప సర్పంచ్ జమాండ్ల చంద్రమౌళి, పార్టీ గ్రామ అధ్యక్షుడు పిట్టల శ్రీనివాస్, రాజేశ్వర్‌రావు, వినయ్, పట్టణంలోని సర్వాపురం 4వ వార్డులో పార్టీ వార్డు అధ్యక్షుడు సంపంగి సాలయ్య, రాపోలు వెంకటస్వామి, రాపోలు శ్రీను, సమ్మయ్య, నాగేంద్రబాబు, నాగరాజు, మురళి, సంపత్, కుమారస్వామి, రాజుపేటలో సర్పంచ్ దస్రూ, మహేశ్వరంలో క్లస్టర్ ఇన్‌చార్జి మోతె పద్మనాభరెడ్డి, యూత్ కన్వీనర్ పిన్నింటి దేవేందర్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు మచ్చిక రాజుగౌడ్, పార్టీ గ్రామ అధ్యక్షుడు చేరాల గోవర్ధన్, ఐలయ్య, చిన్న గురిజాలలో సర్పంచ్ గడ్డం సుజాతా రాజు, చంద్రయ్యపల్లిలో సర్పంచ్ బరిగెల లావణ్య, ఎంపీటీసీ పెద్ది శ్రీనివాస్‌రెడ్డి, పార్టీ గ్రామ అధ్యక్షుడు జర్పుల వీరన్న, పెద్ది తిరుపతిరెడ్డి ఇంటింటా ప్రచారం చేశారు.



నర్సంపేట రూరల్ : మహేశ్వరంలో ప్రచారం

### వాడవాడలా తిరుగుతూ..

నల్లబెల్లి: మండలంలోని అన్ని గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా కార్యకర్తలు వాడవాడలా తిరుగుతూ నమూనా ఈవీఎంలతో ఓటర్లకు కారు గుర్తు చూపుతూ ఓటును అభ్యర్థిస్తున్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి పెద్దిని మరోసారి ఆశీర్వదించాలని కోరుతున్నారు.



నర్సంపేట రూరల్ : ముత్తోజిపేటలో..



నర్సంపేట రూరల్ : నాగుర్లపల్లిలో..



నర్సంపేట రూరల్ : చిన్న గురిజాలలో..



నర్సంపేట రూరల్ : గురిజాలలో..



నర్సంపేట రూరల్ : చంద్రయ్యపల్లిలో..



నర్సంపేట రూరల్ : లక్నేపల్లిలో..



నర్సంపేట రూరల్ : సర్వాపురం 4వ వార్డులో..

## ఆలయాల్లో కార్తీక పౌర్ణమి పూజలు

నర్సంపేట రూరల్/ఖానాపురం, నవంబర్ 27: కార్తీక పౌర్ణమి సందర్భంగా శైవాలయాలు సోమవారం భక్తులతో కిటకిటలాడాయి. మండలంలోని మాదన్నపేట పెద్ద చెరువు కట్టపై ఉన్న శివాలయంలో భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ప్రత్యేక పూజలు చేశారు. సర్వాపురం శివారు నర్సంపేట-మహబూబాబాద్ ప్రధాన రహదారిలోని నాగమయ్య దేవాలయానికి భక్తులు పోటెత్తారు. వత్తులు కాల్చి, కొబ్బరికాయలు కొట్టి, పుట్టలో పాలు పోశారు. గురిజాలలోని శ్రీరామలింగేశ్వరస్వామి దేవాలయం ఆవరణలో భక్తులు ఒత్తులు కాల్చారు. ఖానాపురం మండలం కొత్తూరు దుర్గా మల్లేశ్వరస్వామి ఆలయంలో ఎంపీపీ వేములపల్లి ప్రకాశ్‌రావు, పద్మ దంపతులు ప్రత్యేక పూజలు చేశారు.



దుర్గామల్లేశ్వర ఆలయంలో ఎంపీపీ పూజలు

## బాధిత కుటుంబానికి బియ్యం అందజేత

నర్సంపేట రూరల్, నవంబర్ 27: మండలంలోని కమ్మపల్లిలో బాధిత కుటుంబానికి సోమవారం పలువురు ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు బియ్యం అందజేశారు. కమ్మపల్లికి చెందిన తడక నర్సయ్య గౌడ్ వారం రోజుల క్రితం అనారోగ్యంతో మృతిచెందాడు. కాగా మృతుడి కుటుంబాన్ని జడ్పీటీసీ కోమాండ్ల జయ, సర్పంచ్ వల్లుబెల్లి రంగారెడ్డి, ఎంపీటీసీ వల్లుబెల్లి విజయా ప్రతాప్‌రెడ్డి, పార్టీ గ్రామ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మల్లయ్య, చిలువేరు శ్రీనివాస్ పరామర్శించారు. 50కిలోల బియ్యం అందజేశారు. బీఆర్ఎస్ నాయకులు బీరం మాధవరెడ్డి, కోమాండ్ల శ్రీనివాస్‌రెడ్డి, దొడ్డ శంకర్, మేర్గు రాజు ఉన్నారు.



బియ్యం అందజేస్తున్న నాయకులు

## క్రీడలతో మానసిక ఉల్లాసం

### నర్సంపేట ఏసీపీ పుప్పాల తిరుమల్

నర్సంపేట రూరల్, నవంబర్ 27: క్రీడలతో మానసిక ఉల్లాసం కలుగుతుందని నర్సంపేట ఏసీపీ పుప్పాల తిరుమల్ అన్నారు. మండలంలోని లక్నేపల్లి శివారు బాలాజీ టెక్నోస్కూల్‌లో సోమవారం స్పోర్ట్స్ మీట్ నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఏసీపీ మాట్లాడుతూ ఆటలే ఆరోగ్య రహస్యమన్నారు. క్రీడల్లో నైపుణ్యాన్ని ప్రదర్శించాలని సూచించారు. సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. నర్సంపేట టౌన్ సీఐ సుంకరి రవికుమార్, బాలాజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఎ.రాజేంద్రప్రసాద్‌రెడ్డి, ప్రిన్సిపాళ్లు పెరుమాండ్ల రాజేంద్రప్రసాద్, ఊడ్గుల జ్యోతి, సెక్రటరీ డాక్టర్ జీ రాజేశ్వర్‌రెడ్డి, ఏవో సలేంద్ర సురేశ్, ఉపాధ్యాయులు ఉన్నారు.



క్రికెట్ బ్యాటింగ్ చేస్తున్న ఏసీపీ తిరుమల్